


టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్

ప్రపంచ వార్తాపత్రిక

నూతన యెరూషలేము

ప్రపంచవ్యాప్తముగ సంఘములు

పాస్టరు టోనీ అలామో | అలామో క్రిస్టియన్ నేషన్ | సంచిక 20700



1970లో, 1980 మొదట్లో ప్రసారం చేసిన టెలివిజన్ కార్యక్రమంలో టోనీ మరియు సూసన్ అలామో, వాద్య బృందం మరియు గాయకులు

# చెందటం కోసం ఆకాంక్షించుట

టోనీ అలామో

తండ్రి వాగ్దానాన్ని పొందుకునే వరకు యెరూషలేములోనే ఉండమని యేసు తన శిష్యులకు చెప్పారు. ఆ వాగ్దాన మేమిటంటే, "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తి (అధికారము) నొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురు" (అపొస్తలుల కార్యములు 1:8).

"పెంతెకోస్తను పండుగ దినము వచ్చినప్పుడు, అందరు (నూట ఇరువైమంది, వారిలో యూదా ఇస్కరియోతు మినహా పదకొండు మంది శిష్యులు, యేసు తల్లియైన మరియ) ఒక చోట కూడి యుండిరి" (అపొస్తలుల కార్యములు 2:1).

దేవుడు తన ఆజ్ఞలకు లోబడియున్నవారికి పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఇస్తారు (అపొస్తలుల కార్యములు 5:32). మనము పరిచర్యలో సేవించగలుగు నిమిత్తము ఆయన తన ఆత్మ యొక్క శక్తి మనకుండులాగున యిలా చేస్తారు. దీనికర్థమేమిటంటే, మనం సువార్త పరిచర్య చేయవచ్చు. శ్రమలను, నష్టాలను సహించవచ్చు. శోధన నుండి దూరంగా పోవచ్చు. దుర్మార్గత నుండి పారిపోవచ్చు. నిరంతరం ప్రార్థిస్తూ, ప్రకటిస్తూ, బోధిస్తూ, సాక్ష్యమిస్తూ, పరిశుద్ధాత్మ యొక్క మార్గదర్శనానికి లోబడియుండవచ్చు.[1]

"అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్నిజ్వాలల వంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒకొక్కని మీద వ్రాలగా అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి. ఆ కాలమున ఆకాశము క్రింద నుండు ప్రతి జనములోనుండి వచ్చిన భక్తిగల యూదులు, ఆ పట్టణములో ఉన్న భక్తిగల యూదులు యెరూషలేములోనే కాపురముండిరి. ప్రజలు ఈ విషయము గురించి తెలిసికొని గుంపులుగా కూడివచ్చి, ప్రతి మనుష్యుడు తన తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి. అంతట అందరు విభ్రాంతి నొంది ఆశ్చర్యపడి 'ఇదిగో మాటలాడుచున్న వీరందరు గలిలయులు కారా?' అని ఒకనితో ఒకడు చెప్పుకొనిరి" (అపొస్తలుల కార్యములు 2:2–7).

అవును, వారందరూ గలిలయులే. వారి జీవితాలను దేనికైనా సమర్పించడం ద్వారా దానికి లోబడటానికి ఆకాంక్షిస్తున్నారు. అది తాము ఊహించినంతటి వాటిలో అత్యంత అర్థవంతమైనది. అది దేవుని కుటుంబమునకు చెందాలనే ఆకాంక్ష. అక్కడ అందరూ ఒకే ఆత్మలో నడుస్తారు, ఒకే ప్రయోజనం కలిగియుంటారు. ఒకే శరీరం వివిధ రకాల క్రియలను చేస్తున్నట్లు, ఒకే నమ్మకాన్ని కలిగియుంటారు (ఎఫెసీయులకు 2వ అధ్యాయము).[2] యేసు లేకపోతే ప్రపంచంలో ఉన్న జనులంతా సాతానుకు చెందుతారు. మనుష్యులు దేవునికి చెందుతారు లేదా సాతానుకు చెందుతారు.[3] నీవు క్రీస్తునకు చెందని వాడవైతే, నీవు సాతానుకు చెందిన వాడవవుతావు. "నా పక్షమున నుండని వాడు నాకు విరోధి; నాతో కలిసి సమకూర్చని వాడు చెదరగొట్టువాడు" (మత్తయి 12:30).

సాతానుకు చెందిన వారు సాతాను యొక్క అనేక ఆకర్షణలలో పాలుపంచుకోవటానికి ఆత్రుత పడతారు. ఆ ఆకర్షణలేమిటంటే ఆటలు, సందేశాలు పంపడం, ఫేస్ బుక్, కంప్యూటర్లు, టి.వి., రేడియో, మతవ్యవస్థ (కల్ట్), మతములు, విద్య, శాస్త్రము మొదలైనవి. సాతాను యొక్క భయానకమైన జాబితా అంతులేనిది. అయితే, అనేక వేల మంది భూమి మీద యేసులో దేవునిని చూశారు. యేసులో దేవుడు ఈ లోకపు దుమ్ము పట్టిన రోడ్ల మీద నడుస్తూ, యేసు శరీరంలో దేవుడు (యోహాను 1:1, 14) వేలాది, బహుశ కోట్లాది అద్భుతాలను చేస్తూ కనిపించారు.[4] ఏ ఒక్కరు కూడా యేసుని ఎన్నడూ చూడలేదని ఎవరూ నిజంగా చెప్పలేరు.. యేసు మేఘములో పరలోకానికి ఆరోహణమవటాన్ని ఐదు వందల మందికి

(తరువాయి 2వ పేజీలో)

**1** యెషయా 28:11–12, యెహెజ్కేలు 11:19–20, యోవేలు 2:28–29, మత్తయి 3:11, లూకా 12:11–12, యోహాను 14:15–21, 23, 26–27, 16:7, 13–14, అపొస్తలుల కార్యములు 1:8, 2:4–6, 16–18, 38–39, 4:31, 8:14–17, 9:31, 10:43–47, 19:1–6, రోమీయులకు 8:1–17, 26–27, 1 కొరింథీయులకు 2:13, 14:21, గలతీయులకు 5:16–25, ఎఫెసీయులకు 3:14–19, ఫిలిప్పీయులకు 4:13, 1 థెస్సలొనీకయులకు 1:6, 1 యోహాను 2:27 **2** రోమీయులకు 12:4–8, 1 కొరింథీయులకు 10:16–17, 12:4–31, ఎఫెసీయులకు 4:4–16 **3** ఆమోసు 3:3, మత్తయి 6:24, లూకా 11:34–36, 2 కొరింథీయులకు 6:14–18, తీతుకు 2:11–14, ప్రకటన 3:13–22 **4** మత్తయి 4:23–25, 9:1–8, 18–35, 12:9–15, 14:14–36, మార్కు 4:35–41, 8:19–26, లూకా 6:17–19, 7:11–16, 8:22–56, యోహాను 2:1–11, 23, 3:1–2, 6:1–2, 5–26, 11:32–45, 21:24–25, అపొస్తలుల కార్యములకు 2:22

## చెందటం కోసం ఆకాంక్షించుట

(1వ పేజీ నుండి)

పైగా ప్రజలు చూశారు. (అపొస్తలుల కార్యములు 1:7–11; 1 కొరింథీయులకు 15:3–8).

యేసుని అద్భుతాలన్నిటిని చూసిన తర్వాత, కేవలం నూట ఇరవై మంది మాత్రమే పెంతెకోస్తు దినాన మేడ గదిలో ఉండి ఒకే స్వరంతో ప్రార్థించడం ద్వారా యేసులో దేవునికి చెందటానికి నిశ్చయించుకున్నారు. (అపొస్తలుల కార్యములు 2:1–4). మిగిలినవారంతా ఈ ప్రస్తుత ప్రపంచం యొక్క తాత్కాలిక విషయాలకు చెందటానికి నిశ్చయించుకున్నారు. కానీ ఈ నూట ఇరవై మంది పరిశుద్ధాత్మతో నింపబడ్డారు! వాళ్లు కేవలం తాత్కాలికమైన దానికి కాకుండా ఏదైనా నిత్యమైన దానికి చెందాలని ఆకాంక్షించారు.

నేడు మనం చూస్తున్న సాతాను యొక్క ఒక ఏకప్రపంచపు ప్రభుత్వముంది.[5] దేవుని యొక్క ఒక విశ్వ ప్రభుత్వముంది. అది కేథలిక్ కాదు. కానీ, పరిశుద్ధాత్మ వలన పుట్టింది. అక్కడ యేసులో దేవుడు “రాజులకు రాజు మరియు ప్రభువులకు ప్రభువు!” జనులు దేవుని రాజ్యానికి చెందటానికి ఎంచుకోవాలి. మీరింకేదైనా ఎంచుకుంటే, మీరు నిరంతర కాలం వేదనాత్మకమైన బాధకు గురవుతారు.[6] మిమ్మల్ని లేదా ఇంకెవరినైనా గాని ఏదన్నా చేయటానికి దేవుడు బలవంతము చేయడు. అయితే, ఈ అవకాశాన్ని మీరు నిరాకరించకూడదు.

ఆ నూట ఇరవై మంది దేవుని యొక్క అద్భుతమైన మాటలను వివిధ భాషలలో మాట్లాడటం ప్రారంభించినపుడు, వారు తాగియున్నారని ఇతరులు అనుకున్నారు. అయితే “పేతురు, ఆ పదునొకరితో కూడా లేచి నిలిచి బిగ్గరగా వారితో ఇట్లనెను. ‘యూదయ మనుష్యులారా, యెరూషలేములో కాపురమున్న సమస్త జనులారా, యిది మీకు తెలియు గాక, చెవియొగ్గి నా మాటలు వినుడి.’ ” వారు అనుకున్నట్లు ఆ నూట ఇరవై మంది మత్తులు కారని, ప్రొద్దుబొడిచి యింకా జామయినా కాలేదని వారితో చెప్పాడు (అపొస్తలుల కార్యములు 2:14–15). యోవేలు ప్రవక్త ఇచ్చిన ప్రవచన నెరవేర్పే ఈ సంఘటన (యోవేలు 2:28–31) “అంత్యదినముల యందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను” (అపొస్తలుల కార్యములు 2:17).

పేతురు ఎప్పటికి ఒక కేథలిక్ కాదు. అతడు పోపు కాదు. కానీ అతడొక అపొస్తలుడు. దేవుని వాక్కు అయిన యేసుని యూదా శిష్యుడు.[7]

రెండు వేల సంవత్సరాల క్రిందట పేతురు అవి అంత్యదినాలని అన్నాడు. “అంత్యదినముల యందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను” (అపొస్తలుల కార్యములు 2:17). ప్రతియొక్కరు దేవుని నుండి వివిధ రకాలైన అనుభవాలను పొందటానికి ఇదే కారణము. ఇది అంత్యకాలమని అందరికి తెలుసు.

పిల్లలు, పెద్దలు లోకము పోకడలో నడవాలని ఆశిస్తున్నారు. అందుకనే నోవహు కాలంలో లోక ప్రజలంతా వరదలో చనిపోయారని నాకనిపిస్తుంది.[8] పిల్లలు నరకానికి వెళ్తారా? అప్పటి వాళ్ళందరూ వెళ్లారు! నేడు కూడా వాళ్లు వెళ్తారు.

నేను విన్న ఒక వార్తా నివేదిక ప్రకారం నేడు తొంబై శాతం మంది పిల్లలు అశ్లీలాన్ని చూస్తున్నారు. ఎంతటి దృఢమైన ఆత్మలనన్నా ఇది పాడు చేస్తుంది. వీరికంటె ఎక్కువ మంది పెద్దలు అశ్లీలాన్ని చూశారు. వారు ఇంకా దానికి వ్యసనపరులుగా ఉన్నారు! లోకస్తులంతా ఎక్కడ ఉన్నారో నేడు అశ్లీలత అక్కడుంది. మీరు లోకం పోకడకు చెందడానికి ఆకాంక్షిస్తున్నారా? అర్థమయింది కదూ! కానీ ఇది తెలుసుకోండి: ఒక గొప్ప మూల్యం చెల్లించాల్సి ఉంది. అదేమిటంటే, అగ్నిగుండంలో శాశ్వత వేదనాత్మక బాధ. అది ఎన్నటికి ముగియదు.[9]

అశ్లీలత అన్ని రకాల విపరీతాలకు దారితీస్తుంది. వ్యభిచారము, జారత్వము, స్వలింగ సంపర్కము, జంతు సంపర్కం ఇంకా జంతువులు కూడా చేయనటువంటి అనేక రకాలైన విపరీతాలు! అశ్లీలత విడాకులకి దారితీస్తుంది. వ్యభిచారము అనే ఒకే ఒక్క కారణం చేత మినహా అనేక సందర్భాలలో విడాకులు అనేది ఒక పాపము (మత్తయి 5:32; 19:9; మార్కు 10:2–9).

అశ్లీలత అనేది కామాతురత, పాపపు కాముకత్వము.[10] దాని నుండి బయటపడే ఏకైక మార్గాన్ని కీర్తనలు 119 లోని 9 నుండి 11 వచనాల వరకు చెప్తుంది: “యౌవనస్థులు దేని చేత తమ నడతను శుద్ధిపరచుకొందురు? నీ (దేవుని) వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా. నా పూర్ణహృదయంతో నిన్ను వెదకియున్నాను. నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము. నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొనియున్నాను.” సాతానుని, రాత్రింబవళ్ళు అది నీ వైపు పేలుస్తున్న ప్రతి పాపాన్ని

**5** దానియేలు 2:40–43, 7:7–25, 8:8–12, 16–26, ప్రకటన 13:1–8, 11–18, 14:8–11, 17:1–9, 18:1–8 **6** కీర్తనలు 9:17, సామెతలు 9:13–18, యెషయా 33:14, మత్తయి 3:12, 7:13, 19, 8:11–12, 10:28, 13:30, 38–42, 49–50, 16:24–27, 22:1–14, 25వ అధ్యాయం, మార్కు 9:42–48, లూకా 16:19–31, యోహాను 5:28–29, 2 థెస్సలొనీకయులకు 1:7–9, 2 పేతురు 2:1–9, ప్రకటన 14:9–11, 19:20, 20:15, 21:8 **7** యోహాను 1:1, 14, 1 యోహాను 1:1–3, ప్రకటన 19:11–13 **8** ఆదికాండము 6:5–22, 7వ అధ్యాయం **9** సామెతలు 9:13–18, 27:20, యెషయా 33:14, 66:24, మత్తయి 7:13–14, 8:28–29, 13:40–42, 49–50, 25:46, మార్కు 9:43–44, ప్రకటన 14:8–11, 20:10–15, 21:8 **10** సామెతలు 5:15–23, మార్కు 7:18–23, రోమీయులకు 13:11–14, 6:12–13, గలతీయులకు 5:19–21, ఎఫెసీయులకు 4:17–19, కొలొస్సయులకు 3:5–6, 1 థెస్సలొనీకయులకు 4:1–7, 1 పేతురు 4:1–5, 1 యోహాను 2:15–17, యూదా 1:3–13

## భారతదేశం

ప్రియమైన గురువర్యులకు,

సాహిత్యాన్ని పంపినందుకు కృతజ్ఞతలు. నేను దానిని అందుకున్నాను. మీ సాహిత్యం ద్వారా దేవుడు చేసిన కార్యము బట్టి నేను ఆయనకు కృతజ్ఞతలు చెల్లించాలనుకుంటున్నాను. గడిచిన వారం గ్రామాలలో, పాఠశాలలలో మీ సాహిత్యాన్ని పంచిపెట్టాను. పదిహేను మంది సభ్యులు రక్షణ పొందారు.

5,000 సాహిత్య ప్రతులను, 200 తెలుగు పరిశుద్ధ గ్రంథాలను పంపమని నేను మనవి చేసుకుంటున్నాను.

ప్రియ గురువర్యా, నేను ఒక గుడిసెలో దేవునిని ఆరాధిస్తున్నాను. దానికి గోడలు లేవు. ఇతర సౌకర్యాలు లేవు. కొన్నిసార్లు పాములు, తేళ్ళు మందిరంలోకి వస్తున్నాయి. మందిరానికి గోడలు కట్టేలాగున దయచేసి ప్రార్థించండి.

నేను, నా కుటుంబము మీ కోసం, మీ కుటుంబం కోసం ప్రార్థిస్తున్నాము.

మీకు వందనాలు.

క్రీస్తులో,

పాస్టరు శాంసన్

తెలంగాణ రాష్ట్రం, భారతదేశం

## కెన్యా

టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ ప్రియ సహోదరులకు,

మన రాజైన ప్రభువైన యేసుక్రీస్తులో నాకు దృఢ నమ్మకముంది. ప్రపంచ న్యాయాధిపతులు వారి అన్యాయపు పనికి లెక్క చెప్తారు. ఆయన ప్రారంభించిన మంచి పనిని దేవుడు నెరవేరుస్తారని మాకు నమ్మకముంది. ఎన్ని కష్టాలు, సవాళ్లు వచ్చినా సరే, యేసుక్రీస్తు రక్తము చేత మమ్మల్ని రక్షించిన ఆయనలో మాకు విశ్వాసముంది. పాస్టరు టోనీ కోసం, పరిచర్య అంతటి కోసం మేము ప్రార్థిస్తున్నాము. యేసుని నామము ఎంత అద్భుతమైనది! పరిచర్య ఎంత శక్తివంతమైనదంటే, సవాళ్లు ఎటువంటివైనా సరే ప్రపంచానికి సత్య బోధలు అందుతున్నాయి. ఈ పరిచర్య మేము ప్రార్థనలో ఘనపరుస్తున్నాము. యేసుని నామంలో పాస్టరు టోనీ విడిపింపబడతారని మేము నమ్ముతున్నాము.

మీరు పంపిన పార్సిలు నిమిత్తము నేను ఆనందిస్తున్నాను. అది చేరినందుకు దేవునికి కృతజ్ఞతలు! తపాలా కార్యాలయము నుండి దానిని అందుకున్నప్పుడు నేను మీకు సమాచారమిస్తాను.

మీరు నాకు టీ–షర్టులు, స్వెట్ షర్టులు, మరింత సువార్తా సాహిత్యము, ఇంకా పరిశుద్ధ గ్రంథాలను పంపడానికి ప్రయత్నించమని మనవి చేసుకుంటున్నాను. చాలా కృతజ్ఞతలు! యేసు నామములో ఈ పరిచర్య నడవాలని, సాహిత్యాన్ని పంపడానికి మీకు మరింత నిధులు సమకూరాలని మేము ప్రార్థిస్తున్నాము.

దేవుని దీవెనలతో,

రెవరెండ్ ఫెలిక్స్ న్యారికి

కింగ్స్ మెర్సి అనాథ శరణాలయం మరియు పాఠశాల

కిసీ, కెన్యా

ఓడించగలిగే మార్గం యిదే. మీ మనసులను దేవుని మాటలతో నింపుకోండి.[11]

బలహీనత నుండి, పాపం నుండి బయటికి రావడానికి కేవలం ఒకే మార్గముంది. కాబట్టి జాగ్రత్తగా వినండి. మనం దేవుని వాక్కు అనే యేసులో విశ్వాసం చేత నీతిమంతులుగా తీర్చబడి, క్షమించబడగలం.[12] అపొస్తలుడైన పౌలు, తను మరియు ఇతర విశ్వాసులు దేవుని ఉగ్రతకన్నా, దేవుని సమాధానము కలిగియున్నారని అన్నాడు. "మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము మరియు ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృప (శక్తి) యందు ప్రవేశము గలవారమై, అందులో నిలిచియుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయపడుచున్నాము. అంతేకాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను (అనుభవమును), పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయపడుదము. ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది. ఏలయనగా మనమింకా బలహీనులమైయుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను. నీతిమంతునికొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు; మంచివానికొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా అయన ద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము" (రోమీయులకు 5:1–9).

"ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమారుని మరణము ద్వారా మనము దేవునితో సమాధాన పరచబడిన యెడల సమాధాన పరచబడిన వారమై, ఆయన జీవించుట (మనలో నివసించుచున్న) చేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము. అంతేకాదు; మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనము దేవుని యందు అతిశయపడుచున్నాము; ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధాన స్థితి పొందియున్నాము" (రోమీయులకు 5:10–11).

"ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపముద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరూ పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చిన దనుక పాపము లోకములో ఉండెను గాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపింపబడదు (అయితే మనకిప్పుడు ధర్మశాస్త్రము కలదు[13]). అయినను ఆదాము చేసిన అతిక్రమమును బోలి పాపము చేయనివారి మీద కూడ, ఆదాము మొదలుకొని మోషే వరకు మరణమేలెను; ఆదాము రాబోవు వానికి గురుతైయుండెను" (రోమీయులకు 5:12–14).

"అయితే అపరాధము కలిగినట్టు కృపావరము కలుగలేదు. ఎట్లనగా ఒకని అపరాధము వలన అనేకులు చనిపోయిన యెడల మరియెక్కువగా దేవుని కృపయు (శక్తి), యేసుక్రీస్తను ఒక మనుష్యుని కృప (శక్తి) చేతనైన దానమును, అనేకులకు విస్తరించెను. మరియు పాపము చేసిన యొకని వలన శిక్షావిధి కలిగినట్టు ఆ దానము కలుగలేదు. ఏలయనగా తీర్పు ఒక్క అపరాధ మూలముగా వచ్చినదై శిక్షావిధికి కారణమాయెను. కృపావరమైతే అనేకమైన అపరాధముల మూలముగా వచ్చినదై మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుటకు కారణమాయెను. (తను చిందించిన రక్తము ద్వారా యేసుక్రీస్తు మనకు అందించిన రక్షణ అను కృపావరము ప్రజలందరి పాపములు క్షమించబడుటకు కారణమాయెను.) మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలినయెడల కృపాబాహుళ్యమును (శక్తి) నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు. కాబట్టి తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యుల కందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, ఆలాగే ఒక్క పుణ్య కార్యమువలన కృపా (శక్తి) దానము మనుష్యులకందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను. ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయత వలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో (అందరూ

**(తరువాయి 4వ పేజీలో)**

**11** యెషయా 26:3, మత్తయి 4:4, అపొస్తలుల కార్యములు 20:32, రోమా 10:17, 13:11–14, ఎఫెసీయులకు 5:15–20, 6:12–18, కొలొస్సయులకు 3:12–17, 2 థెస్సలొనీకయులకు 2:11–13, 2 తిమోతికి 2:15, 3:14–17, 1 యోహాను 2:4–14 **12** అపొస్తలుల కార్యములు 5:29–31, 13:38–39, 26:13–18, రోమీయులకు 4:16–25, 5:8–21, ఎఫెసీయులకు 1:3–14, 2:4–9, కొలొస్సయులకు 1:12–14

**13** మత్తయి 5:17–48, 22:36–40, లూకా 10:25–28, 16:16–17, రోమీయులకు 3:28–31, 6:11–23, 7:4–25, 8:1–4, 1 కొరింథీయులకు 7:19, 9:19–21, యాకోబు 2:8–12

## మాసిడోనియా

మన ప్రభువైన యేసు నామములో మీకు వందనాలు!

దేవుని రాజ్యం కోసం, అనేకమైన ఆత్మలను ఈ పాపపు లోకము నుండి రక్షిస్తున్న మీ పరిచర్యకు నా కృతజ్ఞతలను తెలియచేయుచున్నాను. మీ వ్యాసాలను అనువదించేందుకు నాకు అవకాశమిచ్చినందుకు మీకు కృతజ్ఞతలు. ఈ వ్యాసాలు కేథలిక్ సంఘం మరియు పోపు యొక్క నిజస్వరూపాలను నాకు కనపరిచాయి. పాస్టరు టోనీ అలామో గారిని, మీ సంఘాన్ని నా ప్రార్థనలలో ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటానని మీకు తెలియపరుస్తున్నాను.

మీకు క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు!

క్రీస్తులో,
సహోదరుడు ఎమిల్
స్కోప్యే, మాసిడోనియా

## స్కాట్లాండ్

క్రీస్తు శరీరంలోని నా ప్రియ సహోదరీ సహోదరులకు, ఈ కానుకను పంపడానికి నాకు ఎంతో ఆనందంగా ఉంది. 2008లో జరిగిన దాడిలో గాని, పాస్టరు అలామో మీద అబద్దాలు మోపి అసత్యముగా ఆయనను జైలులో పెట్టినా సరే వాళ్లు సంఘమును మూయలేకపోయారు. ఇదొక్కటే చాలు యీ పని (యేసు అనే బండ మీద కట్టినది) వెనుక దేవుడింకా ఉన్నారని, సాతాను దానికి వ్యతిరేకంగా నిలబడజాలడని చెప్పటానికి ఒక నిదర్శనము, గొప్ప ప్రోత్సాహము కూడా.

మీ అందరికి ప్రేమతో,
సహోదరుడు ఎన్.ఎల్.
స్కాట్లాండ్, యు.కె.

## టెక్సాస్

దేవుని పరిశుద్ధులకు వందనాలు,

మీరు పంపిన సాహిత్య ప్యాకేజీని నేను అందుకొని, వాటిని పంచిపెడుతూ సువార్త పరిచర్య మొదలుపెట్టానని మీకు తెలియజేయడానికి నేను వ్రాస్తున్నాను. ఆ ప్యాకేజీలోని వస్తువులు జీవితాలను సమృద్ధిగా చేయటమే కాకుండా యేసుని రక్షణా కృపను, మానవజాతి మీద ఆయనకున్న ప్రేమను, ప్రజలకు తెలియజేస్తుంది. మీ వస్తువులు విశదపరిచేవే కాకుండ సమాచారమందించేవి కూడా. నాకు లభిస్తున్న మంచి స్పందన ఆధారంగా చూస్తే, ఇవి అయిపోయిన తర్వాత నాకింకా అదనంగా సాహిత్యం అవసరత ఉండవచ్చు.

అయితే, అందుకున్న పరిశుద్ధ గ్రంథాలను మా సంఘంలోని నూతనంగా క్రీస్తును అంగీకరించిన వారికి పంచాము. సాహిత్యం కొరకు మేము తదుపరి అభ్యర్థనను పంపునప్పుడు కొన్ని ఫొటోలను కూడ జతచేస్తాము.

మీ అమూల్యమైన సేవను బట్టి నా హృదయపూర్వక కృతజ్ఞతలను అంగీకరించండి. ప్రపంచమంతటా సువార్త పరిచర్యలో, మీరు ఎంతో సహాయాన్ని అందిస్తున్నారు. దేవుడు తన పరలోకపు అనుగ్రహాన్ని మీ పరిచర్య మీద అపారంగా కుమ్మరించాలి.

అభిమానంతో,
సువార్తికుడు జేమ్స్ కోనా — యూలెస్, టెక్సాస్

# చెందటం కోసం ఆకాంక్షించుట

(3వ పేజీ నుండి)

పాపముచేసి నిత్య నరకపు శిక్షను పొందవలసినవారై యున్నారు), అలాగే ఒకని విధేయత వలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు. మరియు అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను. అయినను పాపము మరణమును ఆధారము చేసికొని ఏలాగు ఏలెనో, అలాగే నిత్యజీవము కలుగుటకై, నీతిద్వారా కృపయు (శక్తి) మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా ఏలు నిమిత్తము పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప (శక్తి) అపరిమితముగా విస్తరించెను” (రోమీయులకు 5:15–21).

మీరు క్రీస్తు శరీరానికి చెందవలసిన తప్పిపోయిన భాగము అయ్యుండవచ్చు. మీ నుండి సాతాను ఈ విషయాన్ని దాస్తున్నాడేమో, ఇంతకాలం మీరు దీనికోసం ఆకాంక్షిస్తున్నారని మీరు గ్రహించలేదేమో! ఈ ప్రార్థన చెప్పడం ద్వారా ఇప్పుడే మీరు క్రీస్తుశరీరానికి చెందండి:

**నా ప్రభువా నా దేవా, పాపినైన నా ఆత్మ మీద నీ కనికరముంచుము.[14] యేసుక్రీస్తు సజీవుడైన దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను.[15] ఆయన సిలువయందు చనిపోయి నా పూర్వపాపముల క్షమాపణ కొరకు తన ప్రశస్తమైన రక్తమును కార్చెనని నేను నమ్ముచున్నాను.[16] పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు యేసును మృతులలోనుండి లేపెనని నేను నమ్ముచున్నాను,[17] మరియు ఆయన ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున కూర్చొని నా పాపపు ఒప్పుకోలును నా ప్రార్థనను ఆలకిస్తున్నారని నేను నమ్ముచున్నాను.[18] ప్రభువైన యేసూ నేను నా హృదయ ద్వారమును తెరచి మిమ్మును ఆహ్వానిస్తున్నాను.[19] నా స్థానమైన కల్వరి సిలువలో మీరు కార్చిన ప్రశస్తమైన రక్తములో నా మురికి పాపములన్నిటిని కడిగి వేయుము.[20] ప్రభువైన యేసూ మీరు నన్ను తృణీకరించరు; మీరు నా పాపములను క్షమించి నా ఆత్మను రక్షిస్తారు. ఏలయనగా మీ వాక్యమైన పరిశుద్ధ గ్రంథము ఇలాగ సెలవిస్తున్నదని నాకు తెలుసు.[21] మీరు నాతో సహ ఎవరినీ త్రోసివేయరని మీ వాక్యము చెప్తుంది.[22] కాబట్టి మీరు నా ప్రార్థన వినియున్నారని నాకు తెలుసు, మీరు నాకు జవాబు ఇచ్చారని నేను యెరుగుదును, నేను రక్షింపబడ్డానని యెరుగుదును.[23] ప్రభువైన యేసూ, నా ఆత్మను రక్షించినందుకు మీకు వందనములు. కనుక నేను ఇకను పాపము చేయక మీరు ఆజ్ఞాపించినట్లు నడుచుకుని మీకు నా కృతజ్ఞతలు చెల్లించుకొందును.[24]**

రక్షణ తరువాత, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో నీటియందు పూర్తిగా మునుగుట ద్వారా బాప్తిస్మము పొందుమని యేసు చెప్పెను.[25] ఇంగ్లీష్ కింగ్ జేమ్స్ వెర్షన్ (K.J.V.) పరిశుద్ధ గ్రంథము మరియు తెలుగులో బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా ద్వారా ప్రచురించబడిన పరిశుద్ధ గ్రంథము శ్రద్ధగా చదివి, అది ఏం చెప్తుందో అలాగు చేయుము.[26]

నీ రక్షణ గురించి ఇతరులకు చెప్పవలెనని ప్రభువు కోరుచున్నారు. నీవుకూడ టోనీ అలామో పాస్టరుగారి సువార్త లిటరేచరుకు పంపిణీదారుడు కాగలవు. ఉచితముగా ఆ లిటరేచరు మీకు పంపించబడును. మరింత సమాచారము కొరకు ఫోన్ చెయ్యండి లేదా ఇమెయిల్ పంపండి. ఈ లిటరేచరు మరెవరితోనైనా పంచుకొనండి.

యేసయ్య ఆజ్ఞాపించినట్లు లోకమంతా రక్షింపబడవలెనంటే, దేవుని దశమభాగములను, కానుకలను నీవు దోచుకొనవద్దు. “దేవుని నుండి మనుష్యుడు దొంగిలునా? అయినా మీరు నాయొద్ద దొంగిలితిరి. దేనివిషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు? పదియవ భాగమును, ప్రతిష్ఠార్పణలను ఇయ్యక దొంగిలితిరి. మీరు శాపగ్రస్తులైయున్నారు: ఈ జనులందరు నాయొద్ద దొంగిలించుచున్నారు (సమస్త లోకము). నా మందిరములో (ఆత్మలు రక్షింపబడునట్లు) ఆహారముండునట్లు (ఆత్మసంబంధమైన ఆహారము) పదియవ భాగమంతయు (ఆ ‘దశమ భాగము’ అనగా మీ మొత్తము ఆదాయములో పదవ వంతు) మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీనిని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగులను (సాతాను) నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనము చేయవు, మీ ద్రాక్షచెట్లు అకాలఫలమును రాల్పకయుండునని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు; అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు” (మలాకీ 3:8–12).

**14** కీర్తనలు 51:5, రోమీయులకు 3:10–12, 23 **15** మత్తయి సువార్త 26:63–64, 27:54, లూకా సువార్త 1:30–33, యోహాను సువార్త 9:35–37, రోమీయులకు 1:3–4 **16** అపొస్తలుల కార్యములు 4:12, 20:28, రోమీయులకు 3:25, 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 5:9 **17** కీర్తనలు 16:9–10, మత్తయి సువార్త 28:5–7, మార్కు సువార్త 16:9, 12, 14, యోహాను సువార్త 2:19, 21, 10:17–18, 11:25, అపొస్తలుల కార్యములు 2:24, 3:15, రోమీయులకు 8:11, 1 కొరింథీయులకు 15:3–7 **18** లూకా సువార్త 22:69, అపొస్తలుల కార్యములు 2:25–36, హెబ్రీయులకు 10:12–13 **19** 1 కొరింథీయులకు 3:16, ప్రకటన గ్రంథము 3:20 **20** ఎఫెసీయులకు 2:13–22, హెబ్రీయులకు 9:22, 13:12, 20–21; 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 1:5, 7:14 **21** మత్తయి సువార్త 26:28, అపొస్తలుల కార్యములు 2:21, 4:12, ఎఫెసీయులకు 1:7, కొలస్సయులకు 1:14 **22** మత్తయి సువార్త 21:22, యోహాను సువార్త 6:35, 37–40, రోమీయులకు 10:13 **23** హెబ్రీయులకు 11:6 **24** యోహాను సువార్త 5:14, 8:11, రోమీయులకు 6:4, 1 కొరింథీయులకు 15:10, ప్రకటన గ్రంథము 7:14, 22:14 **25** మత్తయి సువార్త 28:18–20, యోహాను సువార్త 3:5, అపొస్తలుల కార్యములు 2:38, 19:3–5 **26** ద్వితియోపదేశకాండము 4:29, 13:4, 26:16, యెహోషువ 1:8, 22:5, 2 తిమోతికి 2:15, 3:14–17, యాకోబు 1:22–25, ప్రకటన గ్రంథము 3:18

మీకు ఆసక్తిగలిగిన మిగతా అంశములపై లిటరేచరు కొరకుగాని మరియెక్కువ సమాచారము కొరకు గాని దయచేసి మమ్ములను సంప్రదించండి.

**Tony Alamo, World Pastor, Tony Alamo Christian Ministries Worldwide • P.O. Box 2948 • Hollywood, CA 90078 USA**
**ప్రార్థన మరియు ఇతర సమాచారం కోసం 24 గంటల ఫోన్ లైన్: (661) 252-5686 • Fax (661) 252-4362**
**www.alamoministries.com • info@alamoministries.com**

నిజముగా వారి పూర్ణ హృదయముతో, ఆత్మతో, మనసుతో, బలముతో ప్రభువుని సేవించదలచినవారికి అవసరమైన వాటన్నిటితో నివసించుటకు యు ఎస్ ప్రాంతములో టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ వరల్డ్ వైడ్ వారు స్థానము కల్పించుదురు.

**ప్రతిరోజు సాయంత్రం 8 గంటలకు మరియు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మరియు రాత్రి 8 గంటలకు లాస్ ఏంజలస్ ప్రాంతంలోని సంఘం వద్ద ఆరాధనలు జరుపబడును: 13136 Sierra Hwy., Santa Clarita, California 91390, (661) 251-9424**

**కాలిఫోర్నియాలోని హాలీవుడ్లో హాలీవుడ్ బౌల్వార్డ్ అండ్ హైలాండ్ అవెన్యూ (Hollywood Boulevard and Highland Avenue, Hollywood, California) మూల వద్ద, ప్రతిరోజు సాయంత్రం 6:30 లకు, ఆదివారాలు మధ్యాహ్నం 1:30 గంటలకు మరియు సాయంత్రం 6:30 లకు, ఆరాధనలు జరుపు స్థలానికి వెళ్లడానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కలదు.**

**ప్రతి మంగళవారము న్యూయార్కు పట్టణములో రాత్రి 8 గంటలకు మరియు మిగతా ప్రాంతాలలో రాత్రి వేళలయందు ఆరాధనలు నిర్వహించబడును.**
**మరింత సమాచారము కొరకు దయచేసి (908) 937-5723 నంబరుకు కాల్ చెయ్యండి. ప్రతి ఆరాధన తరువాత భోజనము ఏర్పాటు చేయబడును.**

**పాత నిబంధనలో క్రీస్తును 333 కంటే ఎక్కువసార్లు బయలు పరచిన ప్రవచనములు చూపించిన *The Messiah* (ది మెస్సయ్య) అనే అలామో పాస్టరుగారి పుస్తకము కోసం అడగండి.**

పాస్టరు అలామో గారి లిటరేచర్ డిస్ట్రిబ్యూటర్ అగుట ద్వారా ఆత్మల పంటను కోయు పనివానిగ నుండండి.

మా లిటరేచరు మరియు ఆడియో వర్తమానములు పంపించే ఖర్చులతో సహా ఉచితం.

వీటిని ఎవరైనా మీకు డబ్బుకి అమ్మడానికి ప్రయత్నిస్తే దయచేసి, (661) 252-5686 నంబరుకు కాల్ చెయ్యండి.

**ఈ లిటరేచర్ నిజమైన రక్షణ ప్రణాళికను మోసుకొని వెళ్తున్నది (అపొ. కార్య. 4:12). దీనిని పారవేయవద్దు, మరెవరికైనా అందించండి.**

**మీలో ఇతరదేశములలో నున్నవారిని, మీ స్వంత భాషలో తర్జుమా చెయ్యమని మిమ్ములను ప్రోత్సాహపరచుచున్నాము.**
**మీరు దీనిని తిరిగి ముద్రించినట్లయితే, దయచేసి ఈ కాపీరైటును మరియు రిజిస్ట్రేషన్ పొందుపర్చండి:**

© Copyright January 2015 All rights reserved World Pastor Tony Alamo ® Registered January 2015